

www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 26 మే 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





పర్యావరణహిత జీవనశైలిపై అవగాహన



కమిషనర్ వికాస్ మర్మత్

ప్రజాశక్తి-నెల్లూరు :ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, గ్రామ/వార్డు సచివాలయ విభాగాల సంయుక్తాధ్వర్యంలో "పర్యావరణహిత జీవనశైలి" పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సైకిల్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. ఈ కార్యక్రమం నేడు స్థానిక గాంధీబొమ్మ సెంటర్ నుంచి ప్రారంభించి ఏ.సి సుబ్బారెడ్డి క్రీడా మైదానం వరకు కొనసాగిస్తామని తెలిపారు. ఆసక్తిగల నగర పౌరులు సైకిల్ ర్యాలీలో పాల్గొని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కమిషనర్ ఆకాంక్షించారు.

అక్రమార్కులు పెట్రేగుతున్నారు..!

◆అవినీతి, అక్రమాలు, కుంభకోణాలు
◆అధికారపార్టీ నేతల అండదండలు
◆అధికారుల మొద్దు నిద్ర

ప్రశాంతతకు నిలయంగా ఉన్న సింహపురి ఇటీవల కాలంలో అవినీతి, అక్రమాలు, కుంభకోణాలకు నిలయంగా మారుతోంది..ఎటు చూసినా ఆందోళన కనిపిస్తోంది. వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో అవినీతి చోటు చేసుకుంటున్నా చర్యలు నామమాత్రంగానే కనిపిస్తున్నాయి. అధికారపార్టీ నేతల పత్రిక్షతో కింద స్థాయి నుంచి ఉన్నత స్థాయి అధికారుల వరకు మౌనంగా ఉంటున్నారు. చర్యలు నామమాత్రంగా ఉండడంతో అందరు ఏదొక అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇటీవల సివిల్ సప్లయ్ కుంభకోణం, అటు తరువాత ఇందుకూరుపేట మహిళా బ్యాంక్‌లో కుంభకోణం, అదే మండలంలో కరోనా నిధుల కాజేసిన కుంభకోణం, ఇటీవల ఉపాధి హామీ నిధుల కుంభకోణం, నెల్లూరు నగరం, చుట్టుపక్కల అక్రమ లేఅవుట్లు, కట్టడాలు, గ్రావెల్, ఇసుక అక్రమ తరలింపు ఇలా జరుగుతున్నా ఎక్కడా అధికారులు చర్యలు పడడం లేదు. అధికారులు చర్యలు తీసుకోకపోవడానికి భయపడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి..



సివిల్ సప్లై కుంభకోణం ..

ప్రజాశక్తి-ప్రతినిధి నెల్లూరు సింహపురి ఒకప్పుడు ప్రశాంతతకు మారు పేరు. గత కొంత కాలంలో అవినీతి, అక్రమార్కులు పెట్రేగిపోతున్నారు. భయం లేకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. తప్పుచేసిన వారిపై చర్యలు లేకపోవడంతో ఇతరులు అదే పద్ధతిలో ప్రయాణం చేస్తున్నారు. ఇటీవల సివిల్ సప్లయ్‌లో భారీ కుంభకోణం జరిగింది. సుమారు రూ. 100 కోట్ల కుంభకోణంలో రూ.40 కోట్లు రికవరి చేశారు. 33 మంది అరెస్ట్ చేశారు. అప్పటి కలెక్టర్ చక్రధర్‌బాబు ఈ విషయమై సీరియస్‌గా వ్యవహరించారు. జెసి కూర్మానాథ్‌ను ప్రత్యేక అధికారిగా నియమించి తప్పుచేసిన వారిని అరెస్ట్ చేయించారు. దీంతో కొంత భయపడినా తరువాత జరిగిన పరిణామాలతో షరా మామూలుగానే సాగుతోంది. ఇందుకూరుపేట మండలంలో మహిళా బ్యాంక్‌లో కుంభకోణం జరిగింది. ఇక్కడ సభ్యులు కుంభకోణానికి పాల్పడ్డారు. అధికారులు విచారణ చేపట్టారు. ఇప్పటి వరకు నివేదిక సిద్ధంకాలేదు. అధికార, ప్రతిపక్షపార్టీల నేతల సమీపములు ఈ కుంభకోణంలో సూత్రధారులు తెలుస్తోంది. వీరి రక్షించుకోడానికి స్థానిక అధికారపార్టీ నేతలు సిఫార్సులు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆడిట్ సరిగా లేకపోవడం, అసలు ఆడిట్ చేసిన అధికారులు చేతివాటంతోనే ఇలాంటి కుంభకోణాలు సాగుతున్నట్లు జరుగుతున్నాయనే ప్రచారం సాగుతోంది. అవినీతి, అక్రమాలు జరిగినప్పుడు విచారణ సంస్థలు, ఆడిట్ అధికారులు విధులు సక్రమంగా నిర్వహిస్తే ఇలాంటి పరిస్థితులు కనిపించవు. నెల్లూరు నగరంలోని సుమారు 118 అక్రమ లేఅవుట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.వాటిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఉన్నతాధికారులకు లేఖలు రాసినా ఇప్పటి వరకు దీనిపై ఎలాంటి మార్పు కనిపించలేదు. అల్లీపురంలో ఇరిగేషన్ కాలువలను పూడ్చివేసి సుమారు 6.5 ఎకరాలు భూమిలో ప్లాట్లు వేశారు. టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తన స్వగ్రామంలో ఈ అక్రమాలు జరుగుతుందంతో అప్పటి కలెక్టర్ చక్రధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన విచారణ జరిపి అక్రమణ జరిగింది వాస్తవమేనని తేల్చారు. ఇరిగేషన్ అధికారులు తమ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. ఇప్పటి వరకు అవని జరగలేదు. ఇరిగేషన్ అధికారులు తమ భూములు ఆక్రమించుకుంటున్నా అధికారపార్టీ నేతల బెదిరింపులకు భయపడి అటు వైపు కన్నెత్తి చూడడం లేదు. స్థానికులు హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశించినా, కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినా అక్కడ అమలు జరగడం లేదు. అధికారపార్టీ నేతలు ఏం చెబితే అదే సాగుతోంది. అధికారులు ఆదేశాలు అమలు కావడం లేదు. యథేచ్ఛగా అక్రమ కట్టడాలు సాగిపోతున్నాయి. ప్రజల్లో అధికారుల పట్ల చులకన భావం కలుగుతోంది. ఈ విషయంలో జెసి విచారణ పూర్తి చేసి, కలెక్టర్‌కు నివేదిక పంపినట్లు తెలుస్తోంది. కలెక్టర్ హరినారాయణ ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని అందరూ ఎదురుచూస్తున్నారు. ఇందుకూరుపేట మండలంలోనే ఇటీవల ఉపాధి కూలీలో అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయి. నిడుముసలి గ్రామంలో ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, భూస్వాములు ఉపాధి కూలీలకు రావాల్సిన నగదును వారి ఖాతాల్లో జమచేసుకున్నారు. విచారణ జరిగింది. ఏం చర్యలు తీసుకున్నారో తెలియాల్సి ఉంది. ప్రభుత్వం నుంచి ఎలాంటి పనులు జరగకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉండే అధికారపార్టీ నేతలు అవినీతి, అక్రమాలకు ఊతమిస్తున్నారు. ఒకరిద్దరి పై చర్యలు తీసుకోకపోతే అధికారుల ఉనికే ప్రమాదం వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి.



నిడుముసలిలో ఉపాధి హామీ కుంభకోణం...



కరోనా భీమా కుంభకోణం



సమీక్షిస్తున్న కలెక్టర్

మౌలిక వసతుల కల్పనకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి వచ్చే రోగులకు అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ ప్రభుత్వాసుపత్రి సూపరింటెంట్‌ను ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో వసతుల మెరుగుదలకు కావాల్సిన చర్యలపై వైద్యశాల సూపరింటెండెంట్ ,మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ,ఎపిఎంఐడిసి ఇంజనీర్లతో కలెక్టర్ గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో చర్చించారు. ప్రభుత్వం వైద్యశాలలో మరమ్మతులకు గురైన లిఫ్టు ఎసిలకు సత్వరమే మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకురావడం తో పాటు యాన్యువల్ మెయింటినెన్స్ కూడా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ వి సిద్దా నాయక్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకష్ణ , ఏపీఎంఐడిసి ఇంజనీర్లు పాల్గొన్నారు.



సచివాలయంలో పరిశీలన

ప్రజాశక్తి -పొదలకూరు : పొదలకూరులో సచివాలయ వ్యవస్థ, నిర్వహణ, విధులు గురించి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఎ మహేష్ గురువారం అధికారులను అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా పొదలకూరు గ్రామ పంచాయతీ పరిధి లోని 1,3,4 సచివాలయాలను ఆయన సందర్శిం చారు. సచివాలయం నిర్వహణ, సిబ్బంది విధులు ను అడిగి తెలుసుకున్నారు. ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ ఏ. మహేష్ ను సచివాలయ సిబ్బంది శాలువా కప్పి ,పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు. పిఓపిఆర్డి నరసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి అల్లా బక్షు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.



మృతుడు రామారావు (40)



ఏంజెల్ మెర్సీ (15)



తేజ(3)

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

మరో ఐదుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-వెంకటాచలం : ఆగి ఉన్న లారీని కారు ఢీకొంది. దీంతో ముగ్గురు దుర్మరణం చెందారు. మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈసంఘటన జిల్లాలోని మనుబోలు మండలంలోని బద్దవోలు క్రాస్ రోడ్డు జాతీయ రహదారి వద్ద గురువారం చోటు చేసుకుంది.పోలీసుల సమాచారం మేరకు.. కొడవలూరు మండలం, దామేగుంటకు చెందిన గ్రేష్మ అనారోగ్యంతో బాధ పడుతుండగా ఆస్పత్రిలో చూపించేందుకు బంధువులు దుర్గా ప్రసాద్, విష్ణు ప్రియ, రామారావు(40), వనిత, ఏంజెల్, మెర్సీ(15),సనత్ తేజ(3)లతో కలిసి కారులో చెన్నైకు బయలుదేరి వెళ్తున్నారు. బద్దవోలు వచ్చేసరికి రహదారి పక్కన ఆగి ఉన్న లారీని అదుపుతప్పి వేగంగా కారు ఢీకొంది. ప్రమాదంలో రామారావు, మెర్సీ, సనత్ తేజలు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మిగతా ఐదుగురికి తీవ్ర గాయాలు కావడంతో వారిని రహదారి అంబులెన్స్, 108 వాహనాల్లో గూడూరు ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ లక్ష్య సాధనపై ప్రత్యేక దృష్టి

వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ జవహర్‌రెడ్డి



ప్రజాశక్తి-నెల్లూరు :ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు లక్ష్య సాధనకు కలెక్టర్లు కృషి చేయాలని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె.ఎస్ జవహర్‌రెడ్డి సూచించారు. జగనన్నకు చెబుదాం.. విద్య.. వైద్యం, మహిళా శిశు సంక్షేమం, క్రీడలు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఇక్కడి నుంచి కలెక్టర్ ఎం.హరినారాయణన్‌తో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ కె.జవహర్‌రెడ్డి మాట్లాడుతూ పేదల ఇళ్ల వద్దకే వెళ్లి వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన ఫ్యామిలీ డాక్టర్ పథకంపై ప్రత్యేక దష్టి సారించాలని కలెక్టర్‌కు సూచనలు చేశారు. కలెక్టర్ స్పందిస్తూ మాట్లాడుతూ జిల్లాలో ఫ్యామిలీ డాక్టర్ అమలు తీరును జిల్లాలో కొన్నిగ్రామాలను సందర్శించి పరిశీలన చేస్తున్న విధానాన్ని తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ అమలులో ఏవైనా లోపాలు ఉంటే అధిగమించి ఇంకా ప్రజలకు మెరుగైన సేవలందే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి కలెక్టర్ హరి నారాయణన్ వివరించారు. జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మెరుగైన వైద్యసేవలకు చర్యలు : కాకాణి

ప్రజాశక్తి -పొదలకూరు :ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. పొదలకూరు పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎక్స్ రే మిషన్, బ్లడ్ యూనిట్లను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రూ. 46 లక్షల వ్యయంతో ఈ పరికరాలను నూతనంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైద్యానికి, ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వైద్యానికి పెద్ద పీట వేసారని గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొచ్చాడని తెలిపారు.మండల ప్రజా ప్రతినిధులు, వైద్యాధికారిణి పద్మావతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు గొడుగులు అందజేత

ప్రజాశక్తి -కందుకూరు :చేయి చేయి కలుపుదాం.. ఆపదలో ఉన్నవారిని ఆదుకుందాం అనే నినాదాంతో కందుకూరు శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం విశ్రాంత ఉద్యోగి అంజనీదేవి సహకారంతో కందుకూరు పట్టణ వీధుల్లో యాచకులు, నిరాశ్రయులకు గొడుగులు, వాటర్ బాటిల్స్ అందజేశారు.శ్రీ కోదండ రామ మందిరం సెక్రెటరీ గోనుగుంట వేణుగోపాల రావు మాట్లాడారు. శ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు, ముక్కాల శ్రీధర్; చీదెళ్ల కష్ణ పాల్గొన్నారు.

వేసవి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి -ఉలవపాడు :ఉలవపాడు శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా గురువారం మొత్తం 52 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తొలుత నీతి కథలు ,చక్కటి చేతి వ్రాత గురించి చెప్పి అనంతరం పిల్లల్లో మానసిక ఆనందం కోసం లెమన్, స్పూన్ ఆట ఆడిపించారు. విజేతలకు వచ్చే ఆదివారం బహుమతులు అందజేయనున్నారు. చిన్నారులకు దాత మల్లవరపు బాపయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు శివయ్య కూల్ డ్రింక్స్ అందజేవారు.



చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి -కందుకూరు :ప్రపంచ మిస్సింగ్ చిల్డ్రన్స్ డే సందర్భంగా ప్రకాశం జిల్లా పొన్నలూరు ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పూర్ణిమ హాజరయ్యారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ, బాల్య వివాహాలు, జువైనల్ చట్టాలు తదితర అంశాలపై మాట్లాడారు.అసిస్టెంట్ ప్లీడర్ కె హరికోటేశ్వరరావు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : మండలంలోని నేకునాం పురంలో జాతీయ ఉపాధిహామీ పథకం కూలీలకు గురువారం మజ్జి పంపిణీ జరిగింది. క్షేత్ర సహాయకుడు కొల్లూరి శ్రీను ఆధ్వర్యంలో కూలీలకు మజ్జిగ అందించారు. ఎండలు మండుతున్న నేపథ్యంలో కూలీలకు వసతులు కల్పించేందులో భాగంగా మజ్జిగ ఇచ్చినట్లు చెప్పారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని కూలీలకు అనుకూలంగా ఉండే విధంగా ఉదయం వేళల్లోనే పనులు చేపడుతున్నట్లు ఆయన వివరించారు.



పారిశుధ్య కార్మికుల ధర్నా

హామీల అమలు కోరుతూ

ప్రజాశక్తి-నెల్లూరు :కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం సంతపేటలోని పాత మున్సిపల్ ఆఫీసు వద్ద 42, 43,47,48,49,50 డివిజన్లోని పారిశుద్ధ్య కార్మికులు నిరసన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ నగరపాలక సంస్థలో వివిధ విభాగాల్లోని కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో ప్రజల సాక్షిగా, అసెంబ్లీ సాక్షిగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పర్మినెంట్ చేస్తానని వాగ్దానం చేశారన్నారు. అధికారంలోకి వచ్చినా ఇప్పటి వరకూ నామమాత్రమైన చర్యలు కూడా చేపట్టలేదన్నారు. చిత్తశుద్ధి ఉంటే మున్సిపల్ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బీపీ నరసింహ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ఎం అశోక్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు లోకేష్, శ్రీనివాసులు,చంద్రమ్మ, యోహాన్, పవన్ ఉన్నారు.



ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు

లే అవుట్ల క్రమబద్ధీకరణపై సూచనలు

ప్రజాశక్తి-నెల్లూరు :లే అవుట్ రెగ్యులైజేషన్ పథకంపై భూ యజమానులకు అవగాహన కల్పించి పథకం అమలును వేగవంతం చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు, సచివాలయ వార్డు ప్రణాళిక కార్యదర్శులకు కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. గురువారం కార్పొరేషన్ ప్రణాళిక విభాగం, వార్డు సచివాలయ ప్రణాళిక కార్యదర్శులతో కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ లే అవుట్ క్రమ బద్ధీకరణ పథకం (ఎల్.ఆర్.ఎస్) అమలుకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని, దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులు, సచివాలయ వార్డు ప్రణాళిక కార్యదర్శులను ఆదేశించారు. నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, వార్డు సచివాలయ ప్రణాళిక కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్ వికాస్ మర్మత్

వలంటీర్లకు ప్రశంసా పత్రాలు



లింగసముద్రం మండలంలో..

లింగసముద్రం : పెంట్రాల సచివాయం పరిధిలో పనిచేస్తున్న వాలంటీర్లకు వం దనం కార్యక్రమంలో భాగంగా గురువారం వారిని సచివాల యంలో సన్మానించారు. ఎపిఎం సింహాద్రిరావు మాట్లాడుతూ వాలంటీర్లు చేస్తున్న పని వల్ల అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. జెసిఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్ణారెడ్డి, పంచాయితీ కార్యదర్శి యశోద,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

గుడ్లూరు : ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఎంపిక చేసిన 30 మంది గ్రామ వలంటీర్లకి సేవా పురస్కారాలు బుధవారం అందజేశారు. మండలంలోని బసిరెడ్డిపాలెం ధార కాని పాడు సచివాలయాల పరిధిలోని 30 మంది వాలంటీర్లు సేవా పురస్కారానికి అర్హత సాధించడంతో అగ్రికల్చర్ అధికారి రవికుమార్ చేతుల మీదుగా స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదస్సులో పురస్కారాలు అందజేశారు. వారి సేవలు మరువలేమని దార కానిపాడు సర్పంచ్ బసిరెడ్డి పాలెం సర్పంచ్ డేవిడ్ పేర్కొన్నారు.

వలేటివారిపాలెం : మండలంలోని బడేవారిపాలెం, నేకునాంపురం గ్రామ సచివాలయాల పరిధిలో పని చేస్తున్న గ్రామ వలంటీర్లకు గురువారం సన్మానం జరిగింది. తహశీల్దార్ కెవిబిటి సుందరమ్మ, ఎంపిడిఒ షేక్ రఫీక్‌అహ్మద్, జడ్పీటిసి ఇంటూరి భారతి పాల్గొని మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ కొల్లూరి లక్ష్మమ్మ, పంచాయతి కార్యదర్శులు ఎం మాధవి, శ్రీకళ, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు నల మోతు చంద్రమౌళి, కెల్క్మినరశింహం పాల్గొన్నారు.



వలేటివారిపాలెంలో..

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి -కందుకూరు : మండలంలోని మోపాడు గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు బత్తల నాగేశ్వరరావు(50) గురువారం మృతి చెందాడు. గుడ్లూరు మండలం, బసిరెడ్డిపాలెం హైస్కూల్లో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బత్తల నాగేశ్వరరావు బైక్‌పై కందుకూరు వెళ్తుండగా లారీ ఢీకొనడంతో అక్కడి కక్కడే దుర్మరణం చెందాడు. కందుకూరు రూరల్ పోలీసులు మృతదేహాన్ని కందుకూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలిం చారు. కేసు దర్యాప్తులో ఉంది.



బైక్ ప్రమాద దృశ్యం, ఇన్‌సెట్‌లో మృతుడు బత్తల నాగేశ్వరరావు

సహాయక చర్యల్లో ఎంఎల్ఎ

రోడ్డు ప్రమాదం జరిగిన సమయంలో ఆటుగా వెళ్తున్న ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి సహాయక చర్యల్లో పాల్గొన్నారు.స్వయంగా 108 సిబ్బందికి ఫోన్ చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - లింగసముద్రం : అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన సాగుతుందని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మండలంలోని మొగిలిచర్ల సచివాలయం పరిధిలోని ఆర్.ఆర్ పాలెం, గొల్లపాలెం, నారసింహాపురం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పాల్గొన్నారు. పలువురు తమకు అమ్మఒడి నగదు పడలేదని, మరికొందరు రైతు భరోసా నగదు పడలేదని ఎంఎల్ఎ దృష్ఠికి తెచ్చారు.ఎంపిపి పెన్నా కృష్ణయ్య,జడ్పిటిసి సభ్యులు డాక్టర్ చెన్ను నళిని పద్మ,వైస్ ఎంపిపి ఎడవల్లి పద్మ,వైసిపి మండల కన్వీనర్ పిచ్చుపాటి తిరు పతిరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్ణారెడ్డి,ఎంపిడిఓ శేషుబాబు, ఆర్ఆర్.పాలెం, మొగిలిచర్ల సర్పంచ్‌లు అంజమ్మ,కొలిని లక్ష్మినరసింహ్మాం, వైసిపి నాయకలు కొలికి కొండల రావు, పల్లాల మాల కొండారెడ్డి, చింతగుంపల వీరభద్రయ్య, సురేంద్ర,మలిరెడ్డి నరసింహరెడ్డి ఉన్నారు.




సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు

మొగిలిచర్ల సచివాలయం సిబ్బంది,వాలంటీర్ల పనితీరులోను మార్పు తెచ్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని కందుకూరు సబ్‌కలెక్టర్ శోభిక హెచ్చరించారు. గురువారం ఆమె కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డితో కలిసి మొగిలిచర్ల సచివాలయంలో గడప గడపకు మన ప్రభుత్వంలో వచ్చిన అర్జీలపై సమీక్ష నిర్వహించారు. సబ్ కలెక్టర్ మాటా డుతూ సచి వాలయం సిబ్బంది వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించేలా చూడాలని చెప్పారు. తొలుత గ్రామస్తుల నుంచి అర్జీలు స్వీకరించారు.

'ఆక్స్‌ఫర్డ్' విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు

ప్రజాశక్తి -కందుకూరు : తెలంగాణ ఎంసెట్ పరీక్షకు పోటీపడిన విద్యార్థులలో కందుకూరు బిఆర్ ఆక్స్‌ఫర్డ్ ఐఐటి, మెడికల్ ఆకాడమి విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు తెలిపారు. ఎంపిసి ఇంజి నీరింగ్ విభాగంలో మద్దిశెట్టి భరణి కుమార్ (1137), దేసు రాఘ వేంద్ర(2378), చెన్నారెడ్డి శర్వాన్(3531), ఓలేటి వర్షిత(4400) , గుంటుపల్లి వెంకట చరణ్ (10051) ఉత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు.బైపిసిలో అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో రావూరి యశస్వి (7982), ప్రీతినిగం (10680) ఉత్తమ ర్యాం కులను సాధించారన్నారు. విద్యార్థులను భాస్కర రావు, బండి వెంకటేశ్వర్లు తోపాటు డైరెక్టర్స్ బి నరేంద్ర బాబు, జి బాల భాస్కర రావు, ప్రిన్సిపాల్స్ అబ్బూరి వెంకటేశ్వర్లు, షాహుల్ హమీద్, ఇర్ఫాన్ అభినందించారు.



వలంటీర్ల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-ఉదయగిరి: నవరత్నాలు సచివాల ద్వారా ప్రజలకు చేరువలో గ్రామ వాలంటరీలు కీలక పాత్ర పోషించి వారదులుగా నిలిచారని జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీ సచివాలయంలో సర్పంచ్ వరలక్ష్మి అధ్యక్షతన వాలంటీర్లకు వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పంచాయతీ రాజ్ నందకిషోర్ సమావేశాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా మోడీ రామాంజ నేయులు పాల్గొని మాట్లాడుతూ వాలంటీర్లు పనితీరు చాలా బాగుందని వారిని అభినందించారు. రాబోయే 2024 ఎలక్షన్‌లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని మీరు అందించే సేవలే మరోచరిత్రను జగన్ సీఎంగా గెలిచి తిరగరాయాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఓబుల్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగూర్ బి, సచివాలయం సిబ్బంది, వాలంటరీలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జెడ్‌పిటిసి మోడి రామాంజనేయులు

నీటి తొట్టెలు ఏర్పాటు

ప్రజాశక్తి-మర్రిపాడు: ఎండలు మండి పోతున్నాయి. భానుడి ప్రతాపానికి, పడమర వైపు నుంచి వీచే వడగాల్పులకు మూగజీవాలు అల్లాడుతున్నాయి. చెరువులు, బావులు, నీటి గుంటలు అడుగంటడంతో మేతకోసం పొలాలకు వెళ్లిన ఆవులు, గేదెలు మొదలైన వాటికి అక్కడ నీళ్ల దొరక్క దప్పికతో అలమటిస్తు న్నాయి. గమనించిన స్థానిక అగ్నిమాపక కేంద్రం ఇన్‌ఛార్జి అధికారి పెంచలయ్య ఆధ్వర్యంలో సిమెంట్ తొట్టెలను ఏర్పాటు చేశారు. ప్రతిరోజూ ఉదయం సాయంకాలం సమయంలో సుదూర ప్రాంతాల నుంచి మేత కోసం వేరే ప్రాంతాలకు వెళుతూ నీటి కోసం అల్లాడుతుంటాయి. ఇది గమనించిన ఫైర్ స్టేషన్ అధికారి తమ సిబ్బంది సహాయ సహకారాలతో స్టేషన్ ముందు భాగం జాతీయ రహదారి ఆనుకొని రెండు సిమెంటు తొట్టెలను ఏర్పాటు చేసి నీళ్లను నింపుతున్నారు. వచ్చిపోయే మూగజీవాలు తాగేందుకు వీలుంటుంది. నోరున్న మనుషులు దాహం అయితే నీరు అడిగి దప్పిక తీర్చుకుంటారన్నారు. మన చుట్టూ తిరిగే మూగజీవాలు నోరు తెరిచి నీరు ఇవ్వాలని అడగలేవని నీరు కనిపిస్తే తాగి వెళ్తాయని, వాటి దప్పిక తీర్చేందుకు అగ్నిమాపక సిబ్బంది తొట్టెలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.


నీటి తొట్టెలను ఏర్పాటు చేసిన దృశ్యం

బాధిత రైతులను ఆదుకుంటాం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆరుగాలం శ్రమించి కష్టించి పండించిన పొగాకు పంట, బ్యారెన్లు అగ్నిప్రమాదానికి గురై లక్షల రూపాయల నష్టం వాటిల్లిన రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తామని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెంలో ఇటీవల షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమా దానికి గురైన పొగాకు బ్యారెన్లను పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికా రులతో బాధిత రైతులకు రెవెన్యూ, అగ్నిమాపక శాఖల ద్వారా అందచేయాల్సిన క్లియరెన్స్ సర్టిఫికెట్లు వెంటనే అందజేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వారికి ప్రభుత్వం తరపున వచ్చే నష్టపరిహారం త్వరితగతిన వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం బాధిత రైతులు చెరుకూరు కామాక్షయ్య, హజరతయ్యలకు చెరో లక్ష రూపాయలు సొంత నిధులను అందజేశారు. ప్రభుత్వం ద్వారా రావలసిన నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుం టామని ఆ రైతులకు హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర రావు, చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్, స్థానిక కౌన్సిలర్ చెరుకూరు కామాక్షయ్యనాయుడు, శ్రీనివాసులు నాయుడు, కొప్పోలు చిన్నపరెడ్డి పాల్గొన్నారు.


బాధితులకు సాయం చేస్తున్న ఎంఎల్ఎ

మహానాడును విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: రాజమండ్రి నగరంలో 27, 28 తేదీలలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడును ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్పీ మాజీ చైర్మన్ పి. చెంచల బాబు యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక తన స్వగృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూరాజమండ్రిలో జరిగే మహానాడుతో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తప్పదన్నారు. ఎన్నికలకు పది నెలలు ముందుగా జరిగే ఈ మహానాడుకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఈ మహా నాడుకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాదిగా ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని ఈ మహానాడు తో రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని జోస్యం చెప్పారు. గత నాలుగు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజలు విసిగి పోయారని ఒక్క అవకాశం అని చెప్పి మోసపోయామని ప్రజలు చింతిస్తు న్నారని దుయ్య బట్టారు. కేవలం తాత్కాలిక పథకాల వలన ప్రయోజనం లేదని ప్రజలు ఉజ్వల భవిత కోసం పక్కా ప్రణాళిక లేకుండా పథకాల పేరుతో వారికి ఆశ చూపుతూ మోసం చేస్తు న్నారని ప్రజలు గమనిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుందని రాజమండ్రిలో జరిగే మహానాడుతో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం వస్తుందని నియోజక వర్గంలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మహానాడును విజయవంతం చేయాలని కోరారు.


మాట్లాడుతున్న టిడిపి నాయకులు

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: అనారోగ్య కారణాలతో వివిధ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా నష్టపోయిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి రూ.15.20 లక్షల విలువగల చెక్కులను బాధితులకు గురువారం అందజేశారు. చేజర్ల మండలం పాడేరు గ్రామానికి చెందిన చిన్నారి సుహానాకు కిడ్నీ సంబంధిత వ్యాధితో అనంతరం ఇన్ఫెక్షన్ కారణంగా వైద్యచికిత్స నిమిత్తం లక్షలాది రూపాయలు ఖర్చు అయ్యాయి. ఈ క్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఆ కుటుంబ పరిస్థితిని శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మేకపాటి విక్రమ్ రెడ్డి పాప పరిస్థితి తెలుసుకుని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.6లక్షలు మంజూరు చేయించి మంజూరైన చెక్కును గురువారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు. అదేవిధంగా చేజర్ల మండలం మామూడూరు గ్రామానికి చెందిన ఆముదం హజరత్ రెడ్డి అనారోగ్య కారణాలతో వైద్యం చేయించుకుని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు చేయించాలని విన్నవించడంతో స్పందించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి రూ.1.40లక్షలు మంజూరు చేయించారు. అదే విధంగా ఆత్మకూరు మున్సిపాలిటీకి చెందిన నాగులపాటి ప్రవీణ్ రెడ్డికు రూ.3.80లక్షలు, వల్ల మధుసూధన్ రెడ్డిలకు రూ.4లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులు మంజూరు కావడంతో వాటిని ఆ కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అన్ని వ్యాధులను ఆరోగ్య శ్రీ పరిధిలోకి తీసుకొచ్చి మెరుగైన వైద్యం అందిస్తున్నారని, దాంతో పాటు ఇంకా ఆరోగ్య సమస్యలు న్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఆదుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బల్లి. నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్, షేక్ సర్దార్, ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి, వైసీపీ నాయకులు, బాధితులు పాల్గొన్నారు.


ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

వైసిపి నేతలు పద్ధతులు మార్చుకోవాలి

ప్రజాశక్తి-కావలి

వైసిపి నాయకులు పద్ధతులు మార్చుకోవాలని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈనెల 27, 28వ తేదీలలో రాజమండ్రిలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్ర మానికి బస్సుల సౌకర్యార్థం కావలి ఆర్‌టిసి డిఎంని కలవడం జరిగిందని తెలిపారు. వైసీపీ నాయకుల ఆదేశాల ప్రకారం బస్సులు ఇవ్వనివ్వకుండా నిరాకరించారని తెలిపారు. కేవలం ప్రభుత్వ మొండి వైఖరి వల్లే బస్సుల సౌకర్యాలను కల్పించలేకపోతున్నామని తెలియ జేయడం ఎంతో బాధాకరమని అన్నారు. వైసిపి నిరంకుశ వైఖరిని వీడాలని... సైకో ఆలోచనలతో జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని... వైసీపీ చేస్తున్న దారుణాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. త్వరలోనే వారికి బుద్ధి చెబుతారని హితవు పలికారు. వైసీపీ వారు ఎన్ని అడ్డంకులు ఏర్పరిచినా.. తెలుగుదేశం పార్టీ శ్రేణులు బస్సులలో, రైళ్లలో, కారులలో, బండ్ల పైన, అనేక విధాలుగా రాజమండ్రిలోజరిగే మహా నాడు కార్యక్రమానికి చేరుకొని దిగ్విజయం చేస్తారని తెలిపారు. అదేవిధంగా గతంలో జగన్మోహన్ రెడ్డి కావలికి వచ్చినప్పుడు దినపత్రికలలో వచ్చిన వార్తలని చదవలేదా..? తెలిసి కూడా ఈ గ్రావెల్ మాఫియాని ఎందుకు ఆపటం లేదో అర్థం కావడం లేదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వైసీపీ నేతల పద్ధతులు మార్చుకొని అక్రమ మైనింగ్‌ను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ఏగురి చంద్రశేఖర్, జిల్లా రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పోతుగంటి శ్రీకాంత్, మంచాల ప్రసాద్, దామా మాల్యాద్రి నాయుడు, తిరుమల రావు, రూరల్ మండల ముఖ్య నాయకులు చిమ్మిలి మార్కండేయులు, పులి రమేష్ యాదవ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి నాయకులు మాలేపాటి సుబ్బానాయుడు

సంక్షేమ సారధులను

సత్కరించుకోవడం ఆనందం

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్: సంక్షేమ పథకాలను అందిస్తున్న సంక్షేమ సారధులైన వలంటీర్లకు వందనం కార్యక్రమం ద్వారా సత్కరించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. గురు వారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాల యంలోని ఎంజీఆర్ సమావేశ మందిరంలో వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడు తూ దేశ చరిత్రలోనే ఎలాంటి అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలను అందించిన ఘనత ఒక్క వలంటీర్ వ్యవస్థకే దక్కుతుం దన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో మహోన్నత ఆశయంతో ఏర్పాటు చేసిన సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థను తాను గత ఒకటిన్నర సంవత్సరాలుగా చూస్తున్నానని, ప్రభుత్వం ద్వారా లబ్ది చేకూరే ప్రతి కుటుంబానికి వాలంటీర్లు సంక్షేమ పథకాలను అందిస్తున్నారని పేర్కొన్నారు. దేశంలో పేదల కోసం ప్రభుత్వం 10 రూపాయలు పంపితే ఒక్క రూపాయి మాత్రమే చేరేదని అనుకునేవాడనని, కానీ వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఎలాంటి అవినీతికి తావులేకుండా అందచేస్తున్నారని వివరించారు. కొందరు వాలంటీర్లు తమకు ఇచ్చే వేతనాలు చాలా తక్కువగా భావిస్తున్నారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి సైతం ఇప్పటికే తీసుకెళ్లామని, ఆయన తప్పకుండా న్యాయం చేస్తారన్నారు. సేవా భావంతో విధులు నిర్వహిస్తున్న వాలంటీర్లకు అందరి కంటే ప్రత్యేక గుర్తింపు ఉందని, ప్రజలంతా మిమ్మల్ని గౌరవిస్తు న్నారని పేర్కొన్నారు.


ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందచేసే బహత్తర బాధ్యత వాలంటీర్లపై ఉందన్నారు. ప్రతి కుటుంబానికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి అందరికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. సిఎం వాలంటీర్లను కుటుంబసభ్యులుగా భావిస్తున్నారని, ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రమాదవ శాత్తు చనిపోయిన వాలంటీర్ల కుటుం బాలకు రూ.5లక్షల వంతున ఆర్థిక సహాయం అందించి సంక్షేమ సారధులకు ఆయన తోడుగా నిలుస్తున్నారని పేర్కొ న్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసిపి నాయకులతో కలసి సచివాలయాల పరిధిలో సేవా మిత్ర, సేవా రత్న అవార్డులకు ఎంపికైనా వాలంటీర్లను శాలువాలు, బ్యాడ్జ్ లతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బల్లి నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్, షేక్ సర్దార్, ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, నాగులపాటి ప్రతాప్ రెడ్డి, ఐ. వి.రమణారెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు న్నారు.


సన్మానిస్తున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

సింగనపల్లిలో 'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని సింగనపల్లి సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహించారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులతో కలసి ఆయన లాంఛనంగా ప్రారంభించారు. సచివాలయంలో కీర్తిశేషులు మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి 2 వేల నివాసాలకు ఒక సచివాలయాన్ని ఏర్పాటు చేశారని, దాంతో పాటు రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లీనిక్ లను ఏర్పాటు చేశారన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలను తమ గ్రామ పరిధిలోనే పరిష్కరించుకునేందుకు పంటల సాగు చేసే రైతన్నలకు తమ గ్రామంలోని వ్యవసాయ ఉత్పత్తులు లభించే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బహత్ర ఆసింపు ఏర్పాటు చేసిన సచివాలయం రైతు భరోసా కేంద్రాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు వారి సమస్యలను తెలుపుకునేందుకు మండల కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా సచివాలయాలు పనిచేస్తున్నాయని, ప్రజలంతా వీటిని సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. వ్యవసాయం సాగు చేసుకునే రైతుల కోసం గ్రామంలోనే అవసరమైన వ్యవసాయ ఉత్పత్తులతో పాటు వారికి సలహాలు అందచేసేందుకు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. వీటి వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అన్ని సేవలు అందు తున్నాయని వివరించారు. అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేసిన సంక్షేమ లబ్ధి కరపత్రాలను గ్రామస్తులకు అందజేశారు. గ్రామస్తులు తెలిపిన పలు సమస్యలను అధికారులతో కలసి చర్చించారు. పలువురు మహిళలు తమకు జగనన్న ఇళ్ల పథకం కేటాయించిన ఇంటి స్థలాలు గ్రామానికి దూరంగా ఉన్నాయంటూ ఎమ్మెల్యే దష్టికి తీసుకురావడంతో సమస్యను అధికారులతో చర్చించారు. గ్రామస్తుల కోరిక మేరకే వేరే ప్రాంతంలో స్థలం ఉంటే చూడాలని వారికి సూచించారు. ముఖ్యమంత్రి అందచేసిన స్థలంలో ఇళ్ల నిర్మాణాలు చేసుకోవాలనివారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు సుబ్బిరెడ్డి మాజీ మండలా ధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు, భీమవరం సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ సిద్ధం రెడ్డి మోహన్ రెడ్డి రాచాల గీత, ఎంపీటీసీ సుశీలమ్మ,కాశిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి బేరి రామ్మోహన్, రమేష్, బాలకష్ణరెడ్డి రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ట్రాన్స్‌కో ప్రిన్సిపల్ సెక్రటరీ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం, బుచ్చిరెడ్డిపాలెం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రాన్స్‌ఫోర్టు అర్ అండ్ బి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పి.ఎస్ ప్రద్యుమ్న ఐఎఎస్ గురువారం నాడు కుటుంబ సభ్యులతో శ్రీవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు దేవస్థాన కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు అతిథులను ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతించి స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించి, ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ అర్చకులు అతిథులకు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం అతిథులను శ్రీవార్ల శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదములు అందజేశారు. కార్యక్రమంలో ఇరు శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న దృశ్యం

'మెట్టుకూరు' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కలిగిరి : మండల కేంద్రమైన కలిగిరిలో ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి 51వజన్మదిన వేడుకలను కలిగిరి లో గురువారం వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. స్థానిక కలిగిరిమ్మ సెంటర్లో విగ్రహానికి పూలమాలవేసి అనంతరం కేక్ కట్ చేసి పలువురికి పంచి పెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనం మెచ్చిన నేత చిరంజీవి రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తు న్నాడని తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉండే నాయకుల్ని ప్రజలు ఆదరిస్తారని వారు తెలిపారు. కార్యక్రమంలో చుండి కష్ణారెడ్డి, కంచం రెడ్డి సుబ్బారెడ్డి, బాబతు చినమాల కొండారెడ్డి, ఎలకర సతీష్, మాలపాటి వెంకీ, సుబ్బానాయుడు, మెట్టుకూరు కష్ణ, పొన్నం నాగేశ్వరరావు, వి, కొండారెడ్డి, కొండయ్య, అహ్మద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయండి

ప్రజాశక్తి-సీతారామపురం: నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు ఆదాల ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి వైసీపీ నియోజకవర్గ పరిశీలకుడు మెట్టుకూరు ధనుంజయ రెడ్డిల సమక్షంలో ఏర్పాటు చేస్తున్న వైసిపి మండల స్థాయి ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని మాజీ జెడ్పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పి సి అల్లూరు రాజులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు నవరత్నాలను విస్తతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే 2024 ఎన్నికలలో మరోసారి వైసిపి విజయమే ధ్యేయంగా కలిసికట్టుగా కార్యకర్తలు నాయకు లందరూ పనిచేయాలన్నారు. దిశా నిర్దేశం చేయడంలో భాగంగా ఈ ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలి పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగే ఆత్మీయ సమావేశానికి మండలంలోని వాలంటీర్లు వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు


ప్రజాశక్తి-బిట్రగుంట

మండలంలోని బోగోల్ పంచాయతీ రాజా వీధిలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం జగదీష్, దీపిక దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎండ తీవ్రతను దష్టిలో ఉంచుకొని శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు భక్తుల కోసం ఉదయం మజ్జిగను మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆవాజ్ నాయకులు

18 సంవత్సరాలు నిండిన ప్రతి ముస్లింకీ ఓటు హక్కు కల్పించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శ్రీ హజరత్ సుల్తాన్ షాహిద్ దర్గా, ఈద్గా కమిటీ ఏర్పాటుకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ముస్లిం కీ ఓటు హక్కు కల్పించాలని ఆవాజ్ మండల కమిటీ ఆ మేరకు గురువారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ. గతంలో ఈద్గా, దర్గా కమిటీల ఏర్పాటు అధికార పార్టీలోని కొందరు ముస్లిం సోదరులు కమిటీని తెచ్చుకునేవారని, కానీ ఈ విధానం సరికాదని కొంతమంది ముస్లిం సోదరులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల ద్వారా కమిటీలు ఏర్పాటు చేయాలని కోర్టుని ఆశ్రయిం చారని, ఈ ఎన్నిక ఏ విధంగా నిర్వహించాలనే అంశంపై, ముందుగా వక్ఫ్ బోర్డు ఆధీనంలోని మసీదుకు ఐదు పూటల ప్రార్ధనకు వచ్చే వారికి ఓటింగ్ హక్కుని కల్పించాలన్నారు. కొందరు అభిప్రాయం వ్యక్తం చేశారనీ,ఆ అభిప్రాయంపై కొన్ని అభ్యంతరాలు వచ్చాయన్నారు. చివరకు ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని మసీదులకు ప్రార్ధనకు వచ్చే సుమారు 80 నుంచి 100 మంది ముస్లిం సోదరులకు ఓటు హక్కు కల్పించాలనే అభిప్రాయానికి వచ్చారన్నారు., ఈ విషయంపై ఆత్మకూరు పట్టణ ముస్లింలు, ఆవాజ్ మండల కమిటీ అభ్యంతరాలు వ్యక్తపరిచారు. దర్గా, ఈద్గా కమిటీ ఎన్నికకు, ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 23 వార్డులలో నివసిస్తున్న 18 సంవత్సరాలు నిండిన ప్రతి ముస్లిం మైనారిటీలకు ఓటు హక్కును కల్పించి దర్గా,ఈద్గా కమిటీ ఎన్నిక నిర్వహించాలని కోరారు. ఆ మేరకు జిల్లా వక్ఫ్ బోర్డు అధికారులకు కలెక్టర్‌కి లిఖితపూర్వకంగా తెలియజేయునన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆవాజ్ మండల కార్యదర్శి ఎజ్దానీ, ఆవాజ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



బసినేనిపల్లిలో వైద్య సేవలు

ప్రజాశక్తి-సీతారామపురం: మండలంలోని బసినేనిపల్లి గ్రామంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంజీవిని ఆరోగ్య రథం ద్వారా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందాయి. 116 మంది గ్రామస్తులకి వైద్యులు పరీక్షలు చేసి మందు లు పంపిణీ చేశారు. 58 మంది కంటి చూపు సమస్యలకు చికిత్స తీసుకున్నారు. వీరందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

పొగాకు బేళ్లుకొనుగోళ్లు

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని డిసి పల్లి పొగాకు వేలం కేంద్రానికి మర్రిపాడు క్లస్టర్ కు చెందిన రైతులు 894పొగాకు బేళ్లను రైతులువేలం కేంద్రానికి తీసు కొచ్చారు. వీటిలో 860బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. వివిధ కారణాలతో18పొగాకు బేళ్లను తిరస్కరించారు. అధిక బరువుతో ఉన్న16 పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారు. వీటిలోఎన్ ఎస్ 12సి ఆర్03ఆర్ ఆర్03 ఉన్నాయి. కిలో పొగాకు గరిష్ట ధర 200 రూపాయలు కాగా కనిష్ట ధర 182 రూపాయలు. సగటు ధర199.55నమోదు కాగా , వేలం లో 14మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు.



విద్యార్థులు కష్టపడి చదవాలి

ప్రజాశక్తి-మర్రిపాడు: స్థానిక గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలను వైసీపీ మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు గురువారం సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశిస్తారన్నారు. అందుకు అనుగుణంగా విద్యార్థులు బాల్యం నుంచి కష్టపడి చదవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యార్థుల కోసం అనేక బహత్తరమైన పథకాలను ప్రవేశపెట్టి విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చా రన్నారు. వి ద్యార్థులు వాటిని సద్విని యోగం చేసుకోవా లన్నారు. డిజిటల్ గ్రంథాల యం నిర్మిస్తా మన్నారు. అనంతరం గ్రంథాలయాధికారి నారాయణ రావు మాజీ కన్వీనర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.


చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకుడు

మృతుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: కావలి యడవల్లి వైసిపి నాయకులు వేలూరు మాల్యాద్రి నాయడు కుటుంబ సభ్యులను గురువారం ఆత్మకూరు శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పరామర్శించారు. ఈసంద ర్భంగా ఏలూరు మాలాద్రి నాయుడు మాట్లాడుతూ తన అత్తగారైన వెలం విమలమ్మ ఈనెల 13వ తేదీన స్వర్గస్తులైనారు. విషయం తెలుసు కున్న గౌరవ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆమె ఉత్తర క్రియలు అయి నందున మాల్యాద్రి నాయుడు స్వగహా నికి వెళ్లి విమలమ్మ చిత్రప టానికి నివాళు లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరా మర్శించారు. కార్యక్ర మంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


అభినందిస్తున్న దృశ్యం

హోరా హోరీగా క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-జలదంకి: మండల స్థాయి క్రికెట్ పోటీలు జమ్మలపాలెంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభమయ్యాయి. జమ్మల పాలెం యూత్ నిర్వహిస్తున్న పోటీలలో గురు వారం హోరా హోరీగా రెండు జట్ల మధ్య పోటీలు జరిగాయి. జమ్మలపాలెం ఎల్ఆర్ అగ్ర హారం పంచాయతీ తాగేటివారిపాలెం జట్ల మధ్య పోటీలు జరిగాయి . ఈ పోటీలో జమ్మలపాలెం జట్టు 12 ఓవర్లకు 105 రన్స్ కొట్టి ఆరు వికెట్లను చేజార్చుకుంది. తరువాత తాగేటివారిపాలెం జట్టు 36 రన్స్ కొట్టి ఆల్ అవుట్ అయింది. క్రికెట్ జట్టు సభ్యులకు ఆర్.ఎం.పి డాక్టర్ సాయికుమార్ టోపీలను అందజేశారు. ఈ నెల 29 వరకు పోటీలు జరుగుతాయి. మొత్తం 24 జట్లు పోటీలలో పాల్గొంటారు. విజేతలకు ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ ప్రథమ బహుమతిగా 21'116 రూపాయలు ద్వితీయ బహుమతి11'116 రూపా యలు అందజేస్తారు. ఆర్గనైజర్లు ఎస్.శివశంకర్ 'ఎం.మల్లీ 'బి.శ్రీహరి' కె.కార్తీక్ 'బి.ప్రణ య్‌లు క్రికెట్ పోటీలను పర్యవేక్షించారు.